SRI SUKANASOPADESAMU

(WITH COMMENTARY)

BY

NATYA KAVITA KALANIDHI

VIDVAN **D. V. KRISHNAMURTI**, M. A.

Head of the Department of Telugu,

V. R. College, Nellore.

All Rights Reserved

1951

Price 1-8-0

CI

Prescribed for (1) Inter – Part II – 1941 – University of Madras.
(2) Inter – Part II – 1953 – Andhra University.

శ్రీ శుకనాసోపదేశము

(సవ్యాఖ్యానము)

కృతికర్త

నాట్య కవితా కళానిధి

విద్వాన్ దర్భా వేంకటకృష్ణమూర్తి, ఎం. ఏ.

ఆంధ్రశాఖాధ్యక్షుఁడు

వేంకటగిరిమహారాజకళాశాల

నెల్లూరు

సర్వస్వామ్య సంకలితము

1951

మూల్యము 1-8-0

First Edition ... 1936
Second Edition ... 1940
Third (Revised) Edition... 1951

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
21	2	మధుఫులు	మధువులు
29	12	దేవోచిత	ద్దేవోచిత

PRINTED AT THE
PRABHATA PRESS
NELLORE.

KLVA105B2-13

(ii)

FOREWORD

(To the First Edition)

I have great pleasure in introducing to the Telugu reading public the Poem, Sri Sukanasopadesamu composed by my Colleague and friend, Vidvan D. V. Krishnamurti Pantulu, M. A

This is based on a parallel section of the famous Samskrit Classic prose masterpiece, Bana's Kadambari. Our author following a very well-known tradition in Telugu Literature has closely followed the subject matter of the Upadesa given by Sukanasa to the young prince Chandrapida but at the same time has recreated in the medium of Telugu a first hand piece of literature. The dexterity displayed in commanding different metres, the melody and flow of the verses and the facility with which the theme is expounded give promise of a very great future for the young poet.

The Poem breathes the true atmosphere of Indian Puranic legend and wisdom. I am sure that with this work Vidvan Krishnamurti has definitely made his mark as a poet to watch and to appreciate in the ranks of modern literary artists in Telugu.

Madanapalli
June 25, 1936

Dr. D. Gurumurti, M. A., Ph. D.,
Vice-Principal,
Madanapalli College.

IV

విద్వత్కవుల శుభాశీస్సులు

(1) అభినవశ్రీనాథ ఆంధ్రవ్యాస కవిసార్వభౌమ కళాప్రపూర్ణ మహామహోపాధ్యాయ మద్రరాష్ట్రప్రభుత్వాస్థానాంధ్రకవీంద్ర బ్రహ్మశ్రీ **శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు.—**

"..................ఈ వెలనాటివాని కృతి కవిత్వమునకు వెలనాటిన దని చెప్ప నొప్పును... ఈ కవి శుకనాసోపదేశమునకుఁ బ్రాణముం బోసి రని చెప్పుట యతిశయోక్తి కాఁజాలదు. ఇందలి కవిత్వము మృదుమధురశైలిం దనరారుచున్నది......."

(2) కింకవీంద్రఘటాపంచానన విద్వత్కవి బాలస్వతి బాలకళానిధి కళాప్రపూర్ణ మద్రరాష్ట్రప్రభుత్వాస్థానప్రథమాంధ్రకవీంద్రులు శతావధానులు బ్రహ్మశ్రీ **తిరుపతివేంకటేశ్వరకవీశ్వరులు —**

"...............ఆంధ్రీకరణ మైనను, స్వతంత్రించి వ్రాసినట్లే యున్నది గాని అన్యథాగా లేదు. ఇందలి కవిత్వము ప్రసాదగుణోపేతమై సలక్షణమై గ్రంథకర్త యొనర్చిన విద్యావ్యాసంగమునకు స్ఫోరకమై యున్న దనుటలో నతిశయోక్తి లవమును లేదు.........."

(3) అభినవకాణాద అవధానిశిరోమణి శతావధానులు బ్రహ్మశ్రీ **కాశీ కృష్ణాచార్యులుగారు.—**

"కం. లక్షణవంతము గావున
నక్షరలక్షార్హ మయ్యె నని యీ కృతి కీ
యక్షరధన మొసఁగితి నే
కక్షణమేన్ దీర కింత కాలము పట్టెన్."

తొలిపలుకు

కం. బాణోచ్ఛిష్టమ్మను నా
భాణకముం గన్న భట్టబాణరచితగీ
ర్వాణపుఁగాదంబరిలో
నాణెము శుకనాసు బోధనం బెంతేనిన్.

కం. శ్లిష్టకవిత్వం బగుటన్
గ్లిష్టతమం బయ్యె బాణకృతి, వాణీకృపా
దృష్టియె నాచేఁ దెలుఁగున
శిష్టాశీఃపాత్రముగ రచింపఁగఁ జేసెన్.

కం. అర్పిత మగుటన్ వాణికి
నేర్పడ నేఁ డిటు మదీయకృతి మూఁడవదౌ
కూర్పనయఁగ నందంబున్
జేర్పులు మార్పులును గొన్ని చేసినవాఁడన్.

కం. ప్రకరణరహితం బగునెడ
శుకనాసహితోక్తి యింపు సొం పెనయ దటం
చొకకొన్ని పద్యములఁ బూ
ర్వకథాసందర్భ మెఱుకపఱచితి నిందున్.

కం. తొలి ముద్రణమున మత్కృతి
కలరి కడున్ బ్రీతిమై శుభాశీర్వాదం
బు లొసంగిన పెద్దలు పూ
జ్యు లగు మహాకవుల కెల్ల జోహారిడుదున్.

VI

కం. జీవనదియుఁ బ్రజ కెంతయు
జీవనదయు నైన కృష్ణచే సంతతమున్
బావన మై తనరెడు బృం
దావన మది జన్మభూమి నా కింపొందన్.

కం. వెలనాటివాఁడ, వాణీ
లలనాకరుణాకటాక్షలబ్ధకవిత్వా
కలనావిభవుఁడఁ, గవితకు
వెల నాటిన బుధుల కెల్ల వినతుండ సదా.

కం. అభ్యర్థి నౌచుఁ దొలుత గు
రుభ్యో నమ యంచు సద్గురుని సన్నిధి శా
స్త్రాభ్యాస మొనర్చితి నా
యభ్యున్నతి కెల్ల హేతు వయ్యెదె కాదే!

కం. హృద్వనజంబులు విరియన్
విద్వత్కవు లెల్ల మెచ్చ విరచించితి శుం
భద్వైఖరి శతకములు జ
గద్విశ్రుతకావ్యనాటకంబులు పెక్కుల్.

కం. పలుకులవెలఁది యనుగ్రహ
బలమున సుకవిత్వపాటవము నటనాకౌ
శల మమర నాట్యకవితా
కళానిధి యటన్న బిరుదుఁ గంటి బుధులచేన్.

శ్రీరామ

శ్రీశారదాగురుభ్యో నమః

శ్రీ శుకనాసోపదేశము

కం. మూర్తిత్రయాత్మకం బని
కీర్తింతురు దేని బుధులు కృతకృత్యతకై
ఆర్తిత్రయహరమగు న
మ్మూర్తిన్ ధ్యానింతు బ్రహ్మమున్ గురుభక్తిన్. 1

కం. ముమ్మూర్తులు ముగు రమ్మలు
అమ్మలు తగ నిర్వు రార్యులై వెలసిన పై
వమ్ములు స్వామీరియు నని
శమ్మొసఁగు భృశమ్ము సద్యశమ్మున్ శమ్మున్. 2

కం. అహితంబును దొలఁగింపఁగ,
నిహపరము లనుగ్రహింప, నేవేళ శుభా
వహులై కృపఁ జూడ, నవ
గ్రహముల కహరహము భక్తిఁ గైమోడ్పుదున్. 3

కం. లోకోపకృతికి నే స్సు
శ్లోకులు గీర్వాణమునఁ దెలుంగునఁ గావ్యా
నీకం బిల వెలయించిరొ
యా కవిశేఖరుల కెల్లఁ బ్రాంజలి నగుదున్. 4

కం. సాగరగభీరు విద్యా
సాగరు వాణీవరప్రసాదుని మద్వి
ద్యాగురుఁ గోరాడాన్వయు
నాగేశ్వరుఁ గొల్తు మన్మనఃప్రీతి సదా. 5

కం. శ్రీరామోపాసకుఁ ద
త్త్వారామవిహారు భాసురాకారు దయా
నీరాకరు గంగాధరుఁ
దారకమంత్రోపదేష్టఁ దలఁతుఁ జనకున్. 6

కం. ప్రతిభానిధిఁ దాత్త్వికు సం
స్కృతాంధ్రకవిధీరు బోధనైకప్రజ్ఞా
న్వితు నాగభూషు సార
స్వత దేశికు మాతులుని నజస్రముఁ దలఁతున్. 7

కం. నను జ్యోతిషప్రవీణుఁగ
నొనరించిన ధీవిశాలు జ్యోతిర్విద్యా
ఖని నాప్త సూర్యనారా
యణశాస్త్రివరేణ్యు మఱవ నగునే యెపుడేన్? 8

కం. నిన్నుం గూరిచి బాణుం
డెన్నెన్నివిధాల నాడె నేనుడు లవ శే
ను న్నుడివితిఁ దెల్గున, నన్
మన్నించి యనుగ్రహింపుమా శ్రీదేవీ! 9

కం. అని పరదైవతగురువుల
ననయ మ్మెదఁ దలఁచి యలవి యాఁగా దనకే
తెనిఁగింపం బూనితిఁ దెం
పున శుకనాసోపదేశమును నోపినటుల్. 10

కం. బుధలోకహితముపొంటెన్ కొరకు
ప్రథితంబుగ శారదార్పణంబుగ సతతా
భ్యుదయాభివృద్ధిగా మ
ద్గ్రథితకథాభాగమునకుఁ గ్రమ మెట్టి దనన్. 11

—: కథాప్రారంభము :—

ఆ. ముక్తిదంబులైన పురముల నొం డౌచుఁ
దేజరిలు నవంతిదేశమందు
భవువ కండమైన భువనమండన మొందు
తనరు నగర ముజ్జయిని యనంగ. 12

కం. ఆ పురము నేలు హతజన
తాపీశుఁడు సర్వశాస్త్రతత్త్వజ్ఞుఁడు తా

రాపీడుఁ డను ననుత్తమ
భూపాలుఁడు విజితవైరిభూపాలుండై. 13

తే. శైశవంబాది యా రాజచంద్రమునకు
నీడుజోడును మఱి తోడునీడయైన
భూసురుం డొప్పు విజ్ఞానభాసురుండు
ధీసచివచంద్రుఁడై శుకనాసుఁ డనఁగ. 14

కం. అకలంకత సకలజ్ఞతఁ
బ్రకటితవాఙ్మాధురీప్రపంచత సాక్షాత్
శుకయోగియె శుకనాసుఁడు
వికలాత్ముల దిద్ది తత్త్వవేత్తలఁ జేయన్. 15

కం. సేతువు సత్యంబునకున్,
ధాతయు ధర్మంబునకు, నిధానము ధృతికిన్,
నీతికళాపారీణుం
డేతన్మాత్రుండె? యెవ్వ రీ డాతనికిఁ? 16

సీ. శేషాహివోలె నశేషమహీభార
ధారణక్షముఁ, డసాధారణుండు,
ధర్మరాజువిధాన ధర్మసంభవుఁడును,
శరధిచాడ్పైన మహాసత్త్వశాలి,
శితికంఠుక్రియఁ బ్రసాధితదుర్గుఁడున్, సర్వ
వేదవేదాంగాదివిద్వరుండు,

ఆచారముల కెల్ల నాచార్యుఁ, డఖిలస
ద్గుణవితానమునకు గురువరుండు,
దేవేంద్రునకు బృహస్పతివలె
గీ. వృత్రవైరికి గీష్పతి వెలసినట్లు
దశరథునకు వసిష్ఠుండు పొసఁగినట్లు
ధర్మజున కల ధౌమ్యుండు దనరినట్లు
లమరె శుకనాసుఁ డా మహీరమణునకును. 17

కం. ఆతని చేయూఁతన్ దా
నీతియుతుం డౌచు నేలె నేల ననీతిన్
జేతః ప్రీతిగఁ బ్రజకున్ మనఃపూర్తిగా
భూతలపతి దేవతలు ప్రమోదం బందన్. 18

కం. ఇట్టుండియు నా తేసికిఁ
అయ్యో గట్టా! సంతాన మొకఁడె కఱ వయ్యెన్; దాఁ
బట్టియె పుట్టకయున్నన్
బుట్టవు సద్గతు లటంచు బుధు లిఁ కె టంచున్. 19

ఉ. సంతతిలేని చింత మది
సంతతముం దహియింపఁజేయ భూ
కాంతుఁడు వాని కాంతయును
గాంచిన వేల్పుల కెల్ల మ్రొక్కుచుః
శాంతికపౌష్టికక్రియలు
సల్పుచు, భూసురపాళిఁ దన్పుచు

న్నంతటఁ గొంతకాలమున
కాత్మజుఁ గాంచిరి దైవసత్కృపన్. 20

కం. చంద్రుని యందముఁ బీడిం
పం దగు తనుకాంతి కలిమిఁ బ్రకటంబుగ నా
నందనునకుఁ బేరిడియెన్
జంద్రాపీడుఁ డని రాజచంద్రుం డెలమిన్. 21

కం. ఆ సమయమునందే శుక
నాసుండును బడసె సత్తనయు; నాతనికిన్
భూసురజనోచితంబుగ
వైశంపాయనుఁ డటంచు వరనామ మిడెన్. 22

ఆ. ఆ కుమారు లిర్వు రేకంబుగాఁ బెర్గి
శైశవంబు వీడి సఖులఁ గూడి
క్రీడ లాడుచుండ ఱేఁడు దాఁ బొడగాంచి
విద్య లభ్యసింప వేళ యనుచు. 23

శా. సద్యంబే పురబాహ్యసీమ నొక ప్రా
సాదంబు నిర్మించి, య
త్యుద్యోగంబున దేశదేశముల నం
తో మెన్నికం గన్న స
ద్విద్యాచార్యుల నెల్ల రాఁబనిచి "మీ
ధీచాతురిన్ వీరల
బుద్ధి విశేషము చేత.

విద్యాపారగులం బొనర్పుఁ" డని య
ర్పించెన్ గుమారద్వయిన్. 24

కం. గురువులు గఱపుటె తడవుగఁ
గర మరుదుగ నేర్చి రెల్ల కళలన్ బళిరా!
గురువులకు గురువులై భూ
వరతనయుండును నమాత్యవరసూనుండున్. 25

కం. ఈరీతి సకలవిద్యా
పారగులై యౌవనమున భాసిలు మారా
కారుల నగధీరుల సుకు
మారుల దీవించి యా కుమారులఁ బ్రీతిన్. 26

కం. ఒజ్జ లనుజ్ఞ యిడం జన,
నజ్జనపతి సుతులఁ దేర నని పె భటుల; న
య్యుజ్జయినీపురిఁ గల యా
వజ్జన మానంద మొంద వచ్చిరి వారల్. 27

కం. ఆ నందనులం గని బ్ర
హ్మానందరసాబ్ధి నోలలాడిరి ధాత్రీ
జాని, ప్రధానియు; హర్ష
ధ్వానంబుల నిండె రాజధానియు నంతన్. 28

తే. లేక లేక జనించిన యేకపుత్రు
నఖిలవిద్యల గడిదేటినట్టి పుత్రు

యౌవరాజ్యాభిషిక్తుఁ జేయంగఁ గోరి
తగిన సన్నాహమున నుండె ధరణివిభుఁడు. 29

కం. ఆ దినములలో నొకపరి
భూదయితు సుతుండు మంత్రిపుంగవు నాశీ
ర్వాదముఁ గనఁ జనుటయు నా
భూదేవుం డాదరంబు పొంపిరివోవన్. 30

కం. భూతలనాథతనూజు వి
నీతుండే యైననున్ వినీతతరుం గా
నీతియుతుం గా ధరణికి
నూఁతముగాఁ జేయ నిట్లు లుపదేశించెన్. 31

—: శుకనాసు నుపదేశము :—

కం. తాతా! చంద్రాపీడా!
జ్ఞాతవ్యం బెల్ల నీకు జ్ఞాతంబకదా!
ఆతతసమ స్తశాస్త్ర
ధీతి వీఁకం గఁఅపఁదగినదే లే దింతేన్. 32

కం. అయినను నాలింపు శుభో
దయముగ నానుడువు హితముఁ దద్దయు శ్రద్ధన్
భయరహితమౌ పథంబు, ను
భయతారకమౌ విధంబు, భవ్యవిచారా! 33

తే. తరుణిమంబునఁ బొడమెడు తామసంబు
సహజముగ నివ్వటిలు నతిగహన మగుచు
మణులకేనియు నల నభోమణికినేని
దీపకిరణాళికేని భేదింపరాక. 34

సీ. ఐశ్వర్యమద మది యతిదారుణం బయి
ముదిమియందును శాంతిఁ బొరయ దెందుఁ
దాదృశైశ్వర్యాంధతమసంబునం గల్గు
నంధత్వ మణఁగ దేయంజనముల
నెట్టి దాహజ్వరంబేని పోకార్పంగ
శైత్యోపచారముల్ జగతిఁ గలవు
తద్దయుం దీవ్రమౌ దర్పదాహజ్వరో
ష్మంబున కెంతమాత్రంబు లేవు

ఆ. విషమ మైనయట్టి విషయవిషాస్వాద
జాతమోహ మెట్టి సమయమునను
మంత్రములనుగాని మఱి మందులం గాని
యుపశమిల్ల దింతయును గుమార! 35

కం. బలవంతపువిషయేచ్ఛా
మలావలేపంబు నిత్యమజ్జనశౌచం
బుల కెన్నిటికేనియుఁ దాఁ
బొలియదు తఱుఁగదు నొకింత పొడవడఁగ దహో! 36

తే. భయదమౌ రాజ్యసుఖసన్నిపాతనిద్ర
తగఁ బ్రభాతంబునను బ్రబోధంబు గనదు
కావుననె యింతగాఁ జెప్పఁగావలసెను
బుద్ధిమంతుండ వౌట నోయిద్ధచరిత! 37

సీ. గర్భేశ్వరత్వం బఖండశక్తిత్వంబు
నసమానరూపంబు యౌవనంబు
నిల ననర్థపరంపరలకుఁ గారణములు,
వీనియం దేయొక్కఁడేని చాలు
నవినయంబుల కెల్ల నాలయంబై యొప్ప,
నన్నియుం గూడ నిం కెన్న నేల?
తఱచు శాస్త్రోదకధౌతనిర్మల మయ్యు
నవయౌవనమున మానసము గలఁగుఁ

తే. దరుణులగువారి దృష్టి యౌతరుణమునను
ధవళమయ్యును రాగవంతంబె యగును
వర్ణనాతీత మార! యౌవనమదంబు
ఊఁచముట్టుగ నరుని నుఱ్ఱూఁతలూఁచు. 38

తే. తాదృశంబగు యౌవనతరుణమందు
నెండుటాకుల సుడిగాలి యెట్టు లట్ల
జగతి నుదితరజోభ్రాంతి యగుచుఁ బ్రకృతి
పురుషు నతిదూరముగఁ గొనిపోవుఁ జూవె! 39

కం. హరిణముల మరుమరీచిక యెండమావుల
హరియించెడుకరణి నింద్రియంబుల నెపుడున్
గరము దురంతం బగుచున్
హరించు విషయోపభోగ మయ్యది వినా! 40

తే. యౌవనారంభమునఁ జేసి యావిలాత్ముఁ
డయిన నరునకు విషయసంచయమె భువిని
నమృతముంబలె నాస్వాదనార్హతమము
మధురతరమును నౌను జుమా కుమార! 41

కం. తప్పుం ద్రోవనె యెప్పుడుఁ
ద్రిప్పుచు పెనుముప్పు దెచ్చు దిఙ్మోహమటుల్
తప్పక ముంచును నరు నో
యప్పా! విషయాభిషంగ మమితం బైనన్. 42

ఉ. పావనశీలముం గల భ
వాదృశులే యుపదేశభాజనుల్
నూవె! సుధాంశుదీధితులు
సొచ్చునటుల్ స్ఫటికంబునందు ధా
త్రీవరపుత్త్ర! యెందు నుప
దేశగుణంబులు నిష్కళంకస
ద్భావమునందె తద్దయును
బాదుకొనుం జుమి యశ్రమంబునన్. 43

చం. అరయఁగ నీరమ ట్లమల
మయ్యును వీనులఁ జొచ్చునంత స
ద్గురువచనం బపాత్రునకుఁ
గూర్చు మహావ్యథ కర్ణశూలమై;
పరునకుఁ గూర్చు నయ్యదియె
భద్రగజంబునకుంబలెన్ మహ
త్తరము గు కర్ణభూషణ ము
దాత్తముఖద్యుతియున్ బ్రశాంతియున్. 44

తే. దేశికోత్తము ధర్మోపదేశ మిట్టె
దోషజాలంబు సర్వంబుఁ దూల్చివైచు;
మాపఁడే పూర్ణిమన్ మునిమాపునందు
నంధతమసంబు నఖిలంబు నబ్జవైరి. 45

ఆ. ఈ గురూపదేశమే శమహేతువై
కురుల నుంతయేని నరయనీని
వార్ధకంబుకరణి సార్థకం బౌచుఁ దాఁ
గరము గుణముగాఁగఁ బరిణమించు. 46

చం. చవి గన వింకనుణ్ విషయ
సౌఖ్యము లెవ్వియుఁ, గాన నీ కిదే
తవు తరుణంబు తద్దయు హి
తం బుపదేశముసేయు; నల్లదే

పువ్వువిలుకాని యంపగమి
పోటులఁ జిల్లులువడ్డ నెమ్మదిన్
దవులక నీరమట్లు గళి
తమ్మగుఁ జుమ్ముపదేశ మర్భకా! 47

చం. కులము శ్రుతంబు దుర్జనున
కున్ వినయంబును గూర్ప వింతయున్,
మలయజమందుఁ బుట్టియును
మాడ్చుటలేదొకో వహ్ని!, చల్లనౌ
జలనిధి నుద్భవించియుఁ బ్ర
చండతరంబుగఁ బేర్చి బాడబా
నలము జగంబు నెల్ల దహ
నం బొనరింపదె యొక్కపెట్టునన్! 48

సీ. మాలిన్య మెల్లఁ బ్రక్షాళింపఁ జాలి యం
భస్సునం జేయని మజ్జనంబు,
జరయును నొదల నరయుట లోనైన
వైరూప్యములు లేని వార్ధకంబు,
బంగారునం గాని రంగారు శ్రుతిభూష,
మెదటిదోషము లేని మేటి గురుత,
జ్యోతి కతీతమా జ్యోతియు, నుద్వేగ
కరము గానట్టి జాగరము కరము,

తే. గురుని యుపదేశ మే మనుకొంటివాకొ
నరుల కెల్ల, విశేషించి నరవరులకు
నవసరం బట్టి యుపదేశ మవిరతంబు
వినయనయధుర్య! భూపాలతనయవర్య! 49

సీ. మూర్ధాభిషిక్తులౌ పార్థివులకు నెందు
నరిది సుమ్ము హితమ్ము గఱపువారు,
వెఱపున భూజనుల్ తఱచు రాజుల పల్కె
యనువదింతురు ప్రతిధ్వనివిధానఁ,
గఱపుదురేకాక గర్వవాతవ్యాధి
పూరితకర్ణు లవ్వారు వినరు,
విందురే పో మత్తవేదండమట్లు కన్
మూఁతలో నవమతి నొంత్రు గురుల,

తే. భూమిపాలుర ప్రకృతి నే నేమనందు
గర్వదాహజ్వరంబు కన్గప్పుచుంటఁ
దెలివి తెలవాఱు నకట! విహ్వలత మీఱు
నిది యది యనంగ నేల, యెంతే నొనర్చు. 50

ద్వి. అరయ విత్తంబు మిథ్యాభిమానంబుఁ
గరము చిత్తభ్రాంతిఁ గల్గించుఁ జూవె! 51

రాజ్య మన్ విషవికారపుఁదంద్రఁ గొల్పు
రాజ్యలక్ష్మియును నో రాజకుమార! 52

మంచియందే పూన్కి నైనుందు వీవు
ఎంచి చూడుమ తొల్త నీ లక్ష్మిమహిమ! 53
భటఖడ్గమండలోత్పలవనంబునను
నటనం బొనర్చు నౌరా! లచ్చి తేఁటి; 54
పాలమున్నీరు వెల్వడి వచ్చునాఁడు
బాల దా సహవాసపరిచయంబునను 55
పారిజాతపుఁబల్లవముల రాగంబు
రేఱేనిలోని యా రేఖవక్రతయు 56
చాల నుచ్చైశ్శ్రవశ్చంచలత్వంబు
హాలాహలంబు మోహనశక్తియుక్తి 57
అల మద్యమునఁ గల్గు నా మదోత్కటత
అల కౌస్తుభములోని యతినిష్ఠురతయుఁ 58
చిరవిరహవినోదచిహ్నముల్ గాఁగఁ
బరఁగ గ్రహించి వహ్వా! వచ్చె లచ్చి; 59
ఇంతటి మోమోటయే లేనిదియును
ఇంతటి జగజంతయే లేదు జగతి. 60
ఈ పాడుసిరి నొంది యేమి సౌఖ్యంబు?
కాపాడు టద్దానిఁ గరము కష్టంబు, 61
పటుతరగుణపాశబద్ధయే యయ్యు
మటుమాయ మౌ నిట్టె మఱి కన్మొఱంగి, 62

భటకోటి యసిలతాపంజరంబున నె
పటుబద్ధ యయ్యుఁ దాఁ బద్విఢుం జూవె! 63
దండిపై మత్తవేదండయూథంబు
నిండుకా వుండినన్ నిల్వకే పాఱు, 64
ఎంచదు పరిచయం, బెంచ దన్వయము,
కాంచదు శీలంబు, కాంచ దందంబు, 65
అనుసరింపద యన్వయానుక్రమంబు,
అనువర్తనముసేయ దార! ధర్మంబు, 66
కనదు వైదగ్ధ్యంబు, కనదు దానంబు,
కననేర దెన్నఁడుం గలరూ పొకింత, 67
ఆలింప దేశాస్త్ర మావంతయేని,
పాలింప దాచారపరిపాటిసూటి, 68
చేకోదు సుంత విశేషజ్ఞతయును,
గైకోదు సత్యంబుగా లక్షణంబు, 69
సాక్షా ద్వియత్పురిచందంబుగాను
వీక్షించునంతలోనే మాయ మౌను. 70

కం. శరధి మథించినతఱి మం
దరగిరి దిర్ద్రిరను దిరుగఁ దలకొను సుడులం
దిరిగిన సంస్కార మనం
దిరుగుచునే యుండు నెందు నిలువక నేఁడున్. 71

ఆ. జలజవనములోన సంచార మొనరించు
చుంట నలిననాళకంటకాళి
గ్రుచ్చుకొనెనో నాఁగ నెచ్చో దృఢంబుగాఁ
గాలు నేల మోపఁ జాల దెపుడు. 72

శా. ఏ నేమంచు వచించువాఁడ విను మో
యీ వత్స! యీ లక్ష్మి యెం
తైనం జేయ వలంతి, తేండ్లు తమ గే
హోల్ వీడకుండంగ నెం
తే నుద్యోగముమీఱ నాఁగినను ని
ట్టే ప్రస్ఖలించుం జుమీ!
నానామత్తగజేంద్రగండమధుపా
నాసక్ భ్రమత్త్రిల్లెనాక్. 73

ఆ. పరుసఁదనము నేరువం గోర్కె నా నసి
ధారలందు లక్ష్మి దా వసించు;
విశ్వరూపతఁ గను వేడుకనో నాఁగ
నంబుజాక్షువక్షు మాశ్రయించు. 74

తే. సుంత విశ్వాసమే లేని జంత యగుచు జాన
లక్ష్మి సాయంతనపుఁగమలంబునట్లు
సముపచితమూలదండకోశములు గల్గు
వాని విడనాడు నవని భూజానినేని. 75

సీ. లతవోలె విటపసంతతిఁ బ్రాఁకు; నాగలో
కంబుభంగిఁ దమోధికత మెలంగు;
సరసీరుహంపు సంచారంబుచందానఁ
బ్రకటితవివిధసంక్రాంతిఁ బరఁగు;
జాహ్నవింబలె వసుజనయిత్రి యయ్యుఁ ద
రంగబుద్బుదచంచలతఁ జెలంగు;
అల హిడింబాసురిపోలుపున భీమసా
హసహార్యహృదయత నెసక మెసఁగు;
తే. వానకాలంబటుల్ క్షణప్రభ వెలార్చుఁ;
బ్రకటితానేకపూరుషోచ్ఛ్రాయ యగుచు
సత్త్వహీనుని దుష్టపిశాచిపగిదిఁ
బొదివి యున్మత్తునిం జేయు మదిఁ గలంచి. 76

సీ. ఈసునం బోలె బ్రాహ్మీకృపాపాత్రుని
నింపు మీఱఁగఁ గౌఁగిలింప దెపుడు,
అంటదు గుణవంతు నపవిత్రునింబలెఁ,
గనదు సజ్జను దుశ్శకునముపగిది,
గౌరవింపద యమంగళున ట్లుదారుని,
నవ్వు మనస్వి నున్మత్తునట్లు,
పాతకు భాతి వినీతునిన్ డాయదు,
కంటకంబట్లు విక్రాంతు వీడు,

తే. సత్కులజుఁ గన్న దవ్వఁగు సర్వముగతి,
సంస్మరింపదు దాత దుస్స్వప్నమువలె;
ఐనవారాకులందును గానివారు
కంచముల నన్న నుడి సార్థకంబ సిరికి. 77

కం. మఱియుం జాటుచు నుండుఁ
బరస్పరవిరుద్ధమైన స్వచరిత్రం బిం
దిర యింద్రజాలమటు ల
ద్దిర! విను మది యెల్లఁ దేటతెల్లగ వత్సా! 78

కం. అనిశం బూష్మముఁ గలిగిం
చున దయ్యుం గలుగఁజేయుఁ జుమి జాడ్యంబుఁ;
బొనరం జేయుచు నున్నతి
జనియింపం జేయు నీచసంసిద్ధి నహో! 79

ఆ. వారిరాశి నుద్భవం బయ్యు లక్ష్మి దా
వృద్ధి నందఁజేయుఁ దృష్ణ నెపుడు;
ఈశ్వరత్వ మద్ది యెనసిన దయ్యును
అశివతఁ వహించు నవిరతంబు. 80

కం. అమృతసహోదరి యయ్యుం
గమలాలయ కటువిపాక కదు; బలవృద్ధిఁ
సమకూర్చున దయ్యును లక్షి
మము నమరం జేయుఁ జూచె మాన్యచరిత్రా! 81

చం. అల పురుషోత్తమాభిరత
యయ్యును దుర్జనతానురక్తయౌఁ,
గలయది యయ్యు విగ్రహము
కన్నులకుం గనిపింప దెందు, ని
ర్మలసముతమ్మ రేణుమయి
మాడ్కి మలీమసుఁగా నొనర్చుఁ, జం
చలయగు లక్ష్మి దీపశిఖ
చందమునన్ వెలుఁగొందుకొద్దిఁ గ
జ్జలమలినమ్ముఁ గర్మమునె
సంతతమున్ వెలిగ్రక్కుచుండెడిన్. 82

కం. ఆశావిషవల్లరులకుఁ
దా సంవర్ధనకృపీటధార, కరము దో
షాశీవిషసమితికి నా
వాసదరి గదోయి సిరి నృపప్రియతనయా! 83

తే. అక్షహరిణంబులకు నెల్ల వ్యాధగీతి
అగ్రహగ్రాహములకు జన్మాపగయును
సాధుభావంబునకు వధ్యశాల కమల
మదనమదగజమునకుఁ దాఁ గదళికగద! 84

తే. పరఁగ నవినయముల కగ్రవై జయంతి
భవ్యగుణహంసల కకాలవర్షఋతువు

వసుమదపిశాచులు వసించు పాడుకొంప
విషయమధువుల కాపానవేశ్మ మార! 85

ఆ. భ్రూవికారనాట్యములకు నర్తనశాల,
వృద్ధబోధమునకు వేత్రయష్టి,
లక్ష్మి శాస్త్రదృష్టులకుఁ దిమిరము, ధర్మ
రాజబింబమునకు రాహుజిహ్వ. 86

తే. లోకనిందావ్రణంబులు ప్రాఁకు నెలవు
సచ్చరితచిత్రముల మాపు సాంద్రధూమ
మతికపటనాటకమునకు నాముఖంబు
మాఢ్యచిరనిద్రలకు విభ్రమంపుశయ్య. 87

ఆ. అట్టి యీమెచేత గట్టిగా నాలింగి
తుండు గాని వంచితుండు గాని
కానివాని నీ జగాన నెందును గానఁ
చిత్రగతులు లక్ష్మిచేష్టితములు. 88

తే. చిత్రగత యయ్యుఁ జలియించు సిరి యదేమొ!
అక్షరాత్మిక యయ్యు మాయం బొనర్చు
విన్నమాత్రాన నయ్యారె కన్నుఁ బ్రాము
ఇంచుక స్మరించినంత వంచించుఁ జూవె! 89

కం. ఇట్టి దురాచారకు నృపు
లెట్లో దైవగతిఁ జిక్కి యిట్టట్టగుచున్

గట్టా! దుర్నయములకుం
బట్టగుచున్నార దెట్టి ప్రారబ్ధంబో! 90

సీ. అభిషేకమప్పుడే యణఁగు దాక్షిణ్యంబు
కలశోదకములఁ బ్రక్షాళిత మన
స్వాంతంబు మలినతాక్రాంత మౌ హోమాగ్ని
కార్యధూమంబు తాఁ గప్పె ననఁగఁ
దాలిమి సర్వంబు దూలుఁ బురోహిత
దర్భాగ్రసమ్మార్జితం బనంగ
మున్ముందు ప్రాప్తించు ముదిమి యర్థ భావం బ
ణంగు నుష్ణీషబంధమున ననఁగఁ
బరలోకదర్శనప్రాప్తి దూరం బగు
ఛత్రమండలసమాచ్ఛాదిత మన
సత్యసంధత్వంబు సంపూర్ణముగఁ బాయుఁ
జామరపవమానసంహృత మన
హితవాక్కు లవి తిరస్కృతము లౌ జయజయ
కలకలస్వనముల బలిమి ననఁగ

తే. వేత్రదండౌఘసంభూతభీతి ననఁగ
సద్గుణము లెల్ల దవుదాల సాగిపోవు
వైజయంతీపటాంచలపటలి ననఁగఁ
దుడిచి వేయంగఁబడెడిఁ బార్థుల యశంబు. 91

చం. నరవరులందుఁ గొందఱు గు
ణంబుల ని ట్లభిషేకమప్పుడే
సరగున వీడి, శ్రాంతనభ
సంగమకంఠపుటాళికై వడిన్
దరళము నై మిడుంగుఱు వి
ధాన ముహూర్తమనోహరంబు నై
కరము బుధేంద్రమండలవి
గర్హితపూ విభవాళి కెంతయుం
బరవశు లౌచు, విత్తలవ
మత్తత పైకొన నాత్మజన్మముల్
మఱచుచు, గాఢదోషబహు
ళప్రచితంబగు దుష్టశోణితో
త్కరమునఁ బోలె రాగవశ
తన్ బరిపీడితు లౌచు, నైకగో
చరరసలాలసంబు లయి
చాలఁ బ్రమత్తము లైనయింద్రియా
లరయఁగ నైదె యయ్యును న
యారె సహస్రములంబలెం బోఁగం
బోఁగఁ బరిపీడ్యమాను లయి,
పుష్టువుతోఁ జపలంబు నొందు నై

వెర వొకయింత గల్గుటను
వేలును లక్షలు నైన రూపముల్
పొరయుచునున్నదా యన వె
లుంగుచునున్న మనంబుచేత న
స్థిరతను జెంది, విహ్వలతc
జేష్టడుచుండు రజస్రమక్కటా! 92

ఆ. గ్రహము పట్టినట్లు, గాలి సోcకినయట్లు,
పొంచి భూత మావహించినట్లు,
పవన మూcచినట్లు, శివమెత్తిన ట్లెందు
క్షేమనందు నకట! నృపుల పాట్లు. 93

సీ. మన్మథబాణాల మర్మాభిఘాతులట్లు
ముఖభంగసాహస్రముం బొనర్తు,
ద్రవ్యతాపమున సంతప్తులైనవిధాన
వివిధచేష్టల విజృంభీcగుచుండ్రు,
తీవ్రప్రహారబాధితులైనచందాన
స్వాంగంబులే భరింపంగ లేరు,
సతతమృషావాదసంజాతముఖరోగు
లనcగc గష్టమున మాటాడుచుండ్రు,
తే. భగ్నగతులౌచు నన్యాయపరత నొరుల
సాయమునc బంగువులభంగి సంచరింత్రు,

మృత్యు వాసన్నమైనట్టు లెదుర నున్న
బాంధవులనేని యానవాల్ పట్టలేరు. 94

తే. ఇలను సప్తచ్ఛదద్రుమంబులవిధాన
నమితకుసుమరజోవికారములవలనఁ
పార్శ్వవర్తులకుఁ శిరోబాధ నెపుడుఁ
గలుగఁజేయుచునుంద్రు భూకాంతు లకట! 95

సీ. ఉత్కూపితేక్షణులో నాఁగ నెందుఁ దే
జోవంతులం బొడచూడలేరు
మత్తేభములమాడ్కి మహితమాన స్తంభ
జడు లౌచు సదుపదేశంబు వినరు
తగఁ గాలసర్పసందష్టులై రన మంత్ర
తంత్రంబులం బ్రబోధంబు గనరు
తృష్ణావిషాన మూర్ఛితు లౌచు సర్వంబుఁ
గాంచనమయముగాఁ గాంచుచుంద్రు

తే. కర్కటములట్టు లడ్డంబుగాఁ జరింత్రు
లక్కనగ లనఁ దేజస్వులఁ సయిఁపరు
సారసంబులవలెఁ బరప్రేరితు లయి
పానవర్ధితవైక్లబ్యులై పరులఁ ద్రుంత్రు. 96

కం. దండంబుల దాదవ్వుల
నుండెడు పండులను దుల్చునోజం గడు ను

ద్దండు లయి భూవరుల్ బల్
గండడతురు సత్కులంబులన్ రాజసుతా! 97

చం. అరయ మనోహరాకృతులె
యయ్యు నకాలసుమంబులంబలెన్
బరమవినాశహేతువులు
పార్థివు లీ భువనాళికిన్ గటా!
ఉరుతరరౌద్రభూతులు న
పావు శవభూమిని వహ్నులట్టు, లె
త్తటిని నదూరదర్శులును
దైమిరికప్రకరంబుకై వడిన్. 98

కం. శ్రుతివిహితధర్మ మరయరు,
చ్యుతి యెఱుఁగరు, హితము నెఱుఁగ, రుపస్పృష్టులటుల్
సతతంబును క్షుద్రాధి
ష్ఠితభవనులు చపలమతులు క్షితిపతు లెందున్. 99

తే. ప్రేతపటహంబులట్లు పే ర్విన్నమాత్ర
భీతి గొల్పుదు రయ్యారె పృథ్వీపతులు;
పాతకాధ్యవసాయాళిభాతి మదిని
దలఁచినంతనె కడు నుపద్రవ మొనర్తు. 100

కం. ఘోరమగు పాతకంబుల
చే శేయుం బవలు నింపుఁ జెందెదు నన న

య్యారే! యూరుచునుండుం
గా! రాజుల కాయ మంతకంతకు వత్సా! 101

కం. ఇట్టులు వ్యసనంబులకుం
బట్టయి, పుట్టఁ గల పూరిపైనిజలకణా
లట్టులు పతితులు నయ్యుం
గట్టా! తముఁ దా మెఱుంగఁగాఁ జాలరుగా! 102

మ. మఱియుం గొందఱు స్వార్థసాధనపరుల్
క్ష్మాపాలమాలీసభా
సరసీనిష్ఠబకంబులుక్ ద్రవిణమాం
సగ్రాసదాక్షాయ్యముల్
నరరక్షస్సులు నైన ధూర్తులకతా
నక్ వంచనం గందు, ర
త్తెఱఁ గాలింపుము వత్స! విన్చెద భవ
చ్ఛ్రేయోభిలాషంబునక్. 103

ఆ. జూద మన్న నతివినోదంబు; పరవధూ
సంగమంబు కరము చతురిమంబు;
మద్యపాన మన్న మఱి విలాసంబెకా!
వేఁటె చెప్ప నేల వేఁట సాము. 104

సీ. గురుతిరస్కారణంబు పరవశీకరణంబు, *
దేవధిక్కారణంబు ధీరతయును,
మాగధస్తోత్రంబు మానితశ్లోకంబు,
మఱి ప్రమత్తత నిండుమగఁటిమియును,
తారతమ్య మెఱుంగనేరమి యంతేని
నీతియుక్ నిష్పక్షపాతితయును,
అనుచారకులఁ గినియమి సుఖసేవ్యత,
తారళ్య మది మహోత్సాహశక్తి,
ఆ. గాననాట్యవాద్యగణికాభిషంగంబు
రసికతయు, మహాపరాధములను
నాలకింపమియు మహానుభావత్వంబు,
పరిభవంబు సైఁచు టురుతితిక్ష. 105

కం. విచ్చలవిడి విహరించుట
నిచ్చలమగు ప్రాభవంబు, నిజదారను దాఁ
గ్రచ్చఱఁ బరిత్యజించుట
సచ్చరితాభిరతి దుర్వ్యసనదూరతయుక్. 106

ఉ. అంచిటు దోషముల్ గుణము
లట్లు వచించుచు, లోన నల్ల హా

* పాఠాంతరము:—
గురువాక్తిరస్కృతి పరమస్వతంత్రత,
దేవధిక్కృతి మహాధీరతయును.

సించుచు, వంచనం గడుఁ బ్ర
సిద్ధి వహించిన ధూర్తు లద్దిరా!
యెంచఁగరానిలీల నుతి
యించుచు వేల్పులనుంబలెం, బ్రతా
రించుచునుంద్రు భూపతుల
రిక్తులఁ జేసి మదించి మించుచున్. 107

కం. ఇత్తెఱఁగున వంచితులై
విత్తమదోన్మత్తతన్ వివేకం బేదన్
జిత్తమున రిత్తహంకృతి
హత్తుట దేవాంశజులమె యనుకొంద్రు నృపుల్. 108

కం. భావించుచు నీవిధిఁ, ద
ద్దేవోచితచేష్టితముల ధీరత్వముమైఁ
గావింపఁ బూని యందఱి
లో వారపహాసమునకు లోనగుదు రహో! 109

కం. తమ్మనుసరించి బ్రతుకు జ
నమ్మొనరుచు నిజవిడంబనం గని యిస్సీ!
నెమ్మనమున సిగ్గిలక క
రమ్మభినందింతు రెపుడు రాజులు వత్సా! 110

శా. దేవాంశంబునఁ బుట్టినార మను బు
ద్ధిన్ శుద్ధమూఢాత్మ్మలై

భావిం త్రాత్మభుజాద్వయాంతరిత మై
బాహాద్వయం బొందు దా
నేవేళం గల దంచు, ఫాలమున న
క్షే చర్మసంఛన్న మై
తా వేఱొండు విలోచనంబు దనరుం
దార్తీయ మం చెం త్రహో! 111

శా. మోముం జూపుటయే యనుగ్రహముగా
బుద్ధిం దలం, త్రన్యులం
దా మీక్షించుటయే మహోపకృతిగాఁ
దథ్యంబు భావింత్రు, వ
హ్వా! మాటాడుటయే బహూకృతిగ సం
భావింత్రు, శాసించు టే
యేమో దొడ్డ వరప్రసాద మనియే
యెం త్రౌర!, యెవ్వారలేఁ
దా మంటంగఁ బునీతులే యనుచు నా
త్మన్ విశ్వసింత్రెప్పుడున్. 112

కం. ఈదృశమిథ్యామహిమన్
భూదయితు లహంకరించి పూజింపరు ధా
త్రీదేవులఁ; జేమోడ్ప ర
హో! దేవతలకు; న దేటియోగంబొకో!! 113

కం. ఎదు రేఁగరు గురువులకున్,
బదముల కొఱఁగరును బూజ్యపాదులఁ గన్నన్,
ముదమున సమ్మానింపరు
గద మాన్యుల; నేమి కండకావరమొ కదే! 114

* కం. నిరతానుష్ఠానంబుల
నిరర్థకాయాసు లగుచు నేరమిఁ గోల్పో
యిరు విషయసుఖము లంచున్
బరిహాస మొనర్తు రెపుడుఁ బండితవరులన్. 115

కం. ముప్పున మతి చెడి వదరెద
రెప్పుడు నని పెద్దవారి హితవచనంబుల్
తప్పంజూతురు నృపులో
యప్పా! యవ్వారి పోక లలవియె చెప్పన్? 116

కం. హితముం గఱపెడువారిన్
సతముం గోపింత్రు; మంత్రిసత్తముల సుభా
షితముం దమ కవమతిగా
మతి నెంచి యసూయఁ గంద్రు మఱి వారి దెసన్. 117

---

* పాఠాంతరము.—

ఆ. నిత్యవిధులఁ జిక్కి నిష్ఫలాయాసులై
విషయసుఖము లనుభవింపలేని
శుద్ధమూఢు లంచు నిద్ధచారిత్రులౌ
పండితులను జూచి పరిహసింత్రు.

ఉ. వానినె యిచ్చ మెచ్చెదరు,
 వానినె ప్రక్కను జేర్చుకొందు, ర
వ్వానినె పల్కరించెదరు,
 వానినె మిత్త్రునిఁగాఁగ నెంతురర్,
వానికడర్ సుఖింతు, రల
 వానినె యాప్తునిఁగాఁ దలంతు, రా
వానికె సర్వ మిచ్చెదరు,
 వానికె మేలొనరింత్రు సర్వదా,
వానినె యాలకింత్రు, మఱి
 వానినె కాంచనవృష్టి ముంతురర్,
వానినె గౌరవింతు, రల
 వానినె వానినె యల్లవానినే
ఏ నరుఁ డన్యకార్యముల
 నెల్లఁ దృజించి నుతించుచుండుఁ ద
న్మే నెఱనమ్మి దైవముగ
 నెప్పుడుఁ బాయక దోయిలించి, యూ
నౌ నని మెచ్చుచుం దమ మ
 హత్త్వమె చాటుచునుండు నెందు; భూ
జానుల రీతి యీగతి వి
 చారవిదూరము సూవె పుత్త్రికా! 113

కం. ఏవంవిధభూవరులకు
నావంతయు దయ యెఱుంగనట్టి మహాక్రూ
రావేశశిక్షఁ గఱపెడు
నావిలకౌటిల్యశాస్త్ర మయ్యాదె గుఱి యా. 119

కం. మారణకర్మాభిరతిం
గ్రూరాతిక్రూరు లా పురోహితులే య
వ్వారలకు గురులు; పరులఁ బ్ర
తారించెడు మంత్రివరులె తగు నుపదేష్టల్. 120

ఆ. వేనవేలు భూమిజానులు మఱిమఱి
యిచ్చవచ్చినట్టు లెల్లవేళ
ననుభవించి విడిచినట్టి రాలచ్చికే
యాససేయుచుం ద్రయారె నృపులు. 121

తే. మారణాత్మకశస్త్రసంభారమందె
యంచితాభినివేశం బహర్నిశంబు;
అదిర! సహజానురాగార్ద్రహృదయులైన
భ్రాతలే భూమిపతులకు వధ్యు లంట! 122

తే. యౌవనం బన్న నమితమోహావహంబు,
రాజ్యతంత్రం బటన్ననో ప్రబలకుటిల
కష్టచేష్టాసహస్రభీకర మయారె!
కాన నాలింపు ముందు మెల్లఁదగు రీతి. 123

కం. సాధుజనంబులచే నప
వాదంబును, బ్రజలవలనఁ బరిహాసంబున్,
బోధకులచేఁ దిరస్కృతి,
నే దూఱుం జెలులవలన, నెపు డొందకుమా! 124

కం. నిన్నుంగూరిచి పండితు
లెన్నండు విచార మన్న దెఱుఁగకయుండన్
మన్ననతో మెలఁగుము నా
యన్నా! శుభ మగును-నిందు నందును నీకున్. 125

ఆ. విటజనంబు లెందు వెలిపుచ్చకుండంగఁ,
బొంచి శత్రులు మోసపుచ్చకుండ,
నెపుడుఁ గుశలబుద్ధు లపహసింపకయుండఁ
జతురతన్ మెలంగఁ జనుఁ గుమార! 126

కం. వనితల మాయలఁ బడకుము,
ధనముం గోల్పోకు జారతతిమూలమునన్,
జనవున సేవకవృకముల
కును జిక్కి చెడం దలంపకుము నృపతనయా! 127

కం. మదమున నాట్యము సేయకు,
మదనునిచేఁ జిత్తవిభ్రమము నొందకుమా!
మదిరాక్షి లక్ష్మిచే నే
యదనున నేన్ వంచితుండవై చెడకుసుమా! 128

కం. రాగంబులచే నెపుడున్
లాగంబడకుండుమీ! యిలన్ విషయాళిన్
దాగాఁ గొంపోఁబడకుము,
భోగంబులతోనె ప్రొద్దుపుచ్చకు మనఘా! 129

కం. లోకంబున నెందును నవి
వేకికిఁ జలచిత్తునకును విత్తము మత్తున్
వే కలిగించున్, మఱి నీ
వో కడు ధీరుఁడవు పుట్టువుననే వత్సా! 130

ఆ. అదియుఁగాక జనకు నమితయత్నంబున
నారితేఱినాఁడ వఖిలకళల,
నైన నీ గుణముల నైన యానందంబె
హితముఁ గఱపఁ బ్రోత్సహించె నన్ను. 131

ఉ. చాటి వచింతు మాటికి ర
సన్ వినుమెంత వివేకినేనియున్
సాటి యొంకిత లేని బల
శాలిని నేని కులీను నేనియున్
బోటరి నేని ప్రాజ్ఞుఁడగు
పూరుషు నేని ప్రయత్నవంతు నే
నా టకటొంకులచ్చియవు
న్నా! పటుగాకి నొనర్చుఁ బుత్రకా! 132

తే. జనకుఁ డొనగూర్చు శుభవస్తుసమితితోడ
యౌవరాజ్యాభిషేకకల్యాణవిభవ
మన్నివిధముల నింపుమై ననుభవింపు
కన్నవారల కన్నుల కఱవు దీఱ. 133

కం. మును మీ పూర్వులు వహియిం
చినయది, వంశక్రమముగఁ జేకుఱినది యా
ఘనరాజ్యభార మిఁక నే
ర్పునఁ బూనుమ యెల్లరుం బ్రమోదం బందన్. 134

కం. వంపుము రిపుశిరములఁ, బో
షింపుము బాంధవులను, నభిషిక్తుఁడవై కా
వింపుము దిగ్విజయంబు, జ
యింపుము తండ్రివలె వసుధ నెల్లను నీవున్. 135

కం. సమయం బిదె నీదు ప్రతా
పము నెఱపన్; సుస్థిరప్రభావుం డగు భూ
రమణుండే సిద్ధాదే
శమహితుఁ డయ్యెడుఁ ద్రిలోకసందర్శియటుల్. 136

ఉ. అంచిటు లాప్తమూర్తి యగు
నా శుకనాసుఁ డుపన్యసించి చా
లించినయంతఁ దన్మయుని
లీలఁ దదీయహితోపదేశ మా

లించి సుఖించి శంక లెడ
లించి కుమారుఁడు మైఁ గగుర్పు హ
ర్షాంచితబాష్పముల్ దొరఁగ,
నట్టులె కొండొక యుండి వెండియున్. 137

కం. అతఁ డుస్మీలితుఁడును త్రా
శితుఁడును నభిషిక్తుఁడు నభిలిప్తుండును భూ
షితుఁడును బూతుండును సం
స్కృతుఁడు ననం దేజరిల్లెఁ గృతకృత్యుండై. 138

కం. తేజరిలి యివ్విధిని నా
రాజసుతుం డతని పాదరాజీవములం
బూజించి, దీవనల్ గొని,
తాఁ జనియె ముదం బెలర్పఁ దన గృహమునకున్. 139

కం. అప్రతిమానం బతిలో
కప్రతిభాన్వితము సుప్రకాశము విజ్ఞా
నప్రద మియ్యుపదేశం
బప్రాజ్ఞుని సైత మిట్టె ప్రాజ్ఞుం జేయున్. 140

కం. నాస్తికతాతిమిరార్కము
నిస్తులబహుసూక్తిరత్ననీరాకర మా
ర్యస్తుత మియ్యుపదేశము
స్వస్తిప్రద మగుచు వెలయు జనతాహితమై. 141

మాలిని- సరసిజభవలోలా! సాధుసద్భక్తపాలా!
విరచితబహువేషా! విశ్వవేదాంతభూషా!
సరసిజదళనేత్రా! చంద్రమందారగాత్రా!
పరమగుణకదంబా! పాహి మాం శారదాంబా! 142

గద్యము

ఇది శ్రీశారదాప్రసాదాసాదితసరసకవితావైభవ
దర్భాన్వయోద్భవ సుబ్బాంబాగంగాధరపుత్ర
హారితసగోత్ర నాట్యకవితాకళానిధి
బిరుదాంచిత సుధీవిధేయ వేంకట
కృష్ణమూర్తి నామధేయ
ప్రణీతంబైన శ్రీశుకనా
సోపదేశము సర్వము
సంపూర్ణము
ఓమితిశివమ్
శ్రీరామ

11/2 Jan. '39

శ్రీశుకనాసోపదేశము - అర్థవివరణాదులు

పద్యసంఖ్య:—

12. ముక్తిదంబులైన పురములు = మోక్షము నిచ్చు పురములు ఏడు. — శ్లో. అయోధ్యా మథురా మాయా కాశీ కాంచీ హ్యవంతికా। పురీ ద్వారావతీ చైవ సప్తైతా మోక్షదాయికాః ॥

13. అనుత్తమ (=న × ఉత్తమ) భూపాలుఁడు=ఏ జేనికంటె ఉత్తముఁడైన జేఁడు లేఁడో ఆతఁడు; అనఁగా మిక్కిలి యుత్తముఁడైన రాజు.

16. సత్యమునకు సేతువు = సత్యమార్గమునకు ఆధారుఁడు లేక దర్శకుఁడు. ఈవలి యొడ్డునుండి ఆవలియొడ్డునకుఁ జేర్చుటకు వంతెన ఉపకరించునట్లు, మానవులను సత్యమార్గమునకు జేర్చుటకు సాయపడువాఁ డని భావము. — ధర్మమునకు ధాత = ధర్మమును (=సత్ప్రవర్తనమును) రక్షించువాఁడు.

17. మహీ.....క్షముఁడు — (1) భూభారమును వహించుటయందు సమర్థుఁడు (2) చక్రిని శాసన మొనర్చుటయందు శక్తుఁడు

అలంకారము శ్లేష. ఇశ్లేష తరువాతి పదములందును గ్రహించునది.

ధర్మసంభవుఁడు:—(1) స్వకర్మానుష్ఠానరూప మైన ధర్మమునకు ఉత్పత్తిస్థాన మైనవాఁడు. (2) యమధర్మరాజునకుఁ బుట్టినవాఁడు.

మహా...శాలి —(1) దొడ్డ సాహసముచే (లేక, గొప్పదగు సాధుత్వముచే) ఒప్పువాఁడు. (2) పెద్ద జలచరములచే (లేక, విస్తారమగు ఉదకముచే) ఒప్పువాఁడు.

ప్రసాధితదుర్గుఁడు — (1) వశ మొనర్చుకొనఁబడిన దుర్గములు (= కోటలు) గలవాఁడు (2) ప్రసన్నగాఁ జేసికొనఁబడిన దుర్గ (= పార్వతి) కలవాఁడు-అనఁగా, శివుఁడు (3) అలంకరింపఁబడిన దుర్గ కలవాఁడు. అనఁగాఁ దన శరీరార్ధభాగమునందు నిల్పుకొనుటచేఁ బార్వతికి శోభఁ దెచ్చినవాఁడు.

ఆచార...ఁడు = శిష్టజనసంప్రదాయముల నుపదేశించువాఁడు.

గుణ...వరుండు = శౌర్యాదిగుణములను బోధించువాఁడు.

18. చేయూఁత=హస్తావలంబము; అనీతిన్-(1) న+నీతిన్ =నీతి లేకుండ (2) న+ఈతిన్=ఈతిబాధలు లేకుండ.

శ్లో. అతివృష్టి రనావృష్టిః మూషికా శ్శలభా శ్శుకాః । అత్యాసన్నా శ్చ రాజానః షడేతా ఈతయ స్స్మృతాః॥ — అలంకారము - విరోధాభాసము.

20. శాంతికక్రియలు = ఆపన్నివారకకర్మములు, అనఁగాఁ ప్రారబ్ధనివారకక్రియలు; పౌష్టికక్రియలు = అభ్యుదయాభివృద్ధికరకర్మములు.

31. ఊఁతము = ప్రాపు, ఆధారము.

32. తాత = తండ్రీ!; నాయనా అనురీతి వాత్సల్యసూచకము. ఈ (సంస్కృత) పదమునకు స్త్రీసమత్వము నిత్యము. ఈ పద్యము 4 వ. పాదమున ప్రాది (=ఉపసర్గ)యతి. — [అధి+ఇత — ఇఙ్ అధ్యయనే]

34. తామసంబు= (1) తమోగుణము (2) చీఁకటి; గహనము=(1)దట్టమైనది (2) చొరరానిది(3) ఎఱుఁగ రానిది; నివ్వటిలున్= అతిశయించును, విజృంభించును.

35. దాహజ్వరము = తాపజ్వరము – దేహమున మంట పుట్టించు జ్వరము; శైత్యోపచారముల్ = చల్లఁదనము నిచ్చు గంధపుఁబూఁత మున్నగు సేవలు; విషమ...మోహము = సాటిలేని (లేక, విరుద్ధమైన) ఐహికభోగము లనెడి విషమును గ్రోలుటచేఁ గలుగు మూర్ఛ; కేవలము విషాదిజన్యమైన మోహము (= మూర్ఛ) మణిమంత్రౌషధి ప్రభావమువలనఁ బోఁ గలుగునే కాని, యీ మోహము అట్టిది కాదనుట.

36. పొలియదు, తఱుఁగదు, పాడవడఁగదు = నశింపదు, తగ్గదు, చెడదు.

37. రాజ్యసుఖసన్నిపాతనిద్ర.—

(1) రాజ్యసుఖము అనెడి సన్నిపాతరోగమువలని కన్నుమూఁత.— [సన్నిపాతము (=జన్ని) వాతపిత్త శ్లేష్మము లనెడు త్రినాడుల దోషముచేఁ గలుగు మోహరోగము.] సన్నిపాతజ్వరము ఏవిధముగా ప్రాణహానికరమో అట్లే రాజ్యసుఖలాలసయు ననుట. (2) రాజ్యసుఖములయొక్క సమూహము అను కన్నుమూఁత. (3) రాజ్యసుఖములయందు (సమ్యక్ నిపాతః = పతనం) లెస్సగా మనసు పడుట; — అనగా, లోలత అను నిద్ర. సామాన్యనిద్ర కయి నచో వేకువను మెలఁకువ వచ్చును గాని, రాజ్య

భోగానుభవము అను సన్నిపాతరోగమువలని నిద్రకు మాత్రము మెలఁకువ రానేరదని భావము; అది దీర్ఘనిద్రయే యనుట.

38. గర్భైశ్వరత్వము.— గర్భ = కడుపులో నున్నప్పటి నుండి కలుగు, ఈశ్వరత్వము = ధనసంపన్నత.— అనఁగా, ఆగర్భశ్రీమత్త.; ఊఁచముట్టుగన్ = నిశ్శేష ముగా; ఉఱ్ఱూఁతలూఁచుఁ = మిక్కిలి చలింపఁ జేయును.— (ఉఱ్ఱు + ఊఁతలు + ఊఁచు).

39. ఉదితరజోభ్రాంతి.— "ప్రకృతి" కి విశేషణము.— (1) ఉదిత = (రాగాదులచే) కలిగిన, రజః = రజో గుణమువలని, భ్రాంతి = భ్రమము కలది; (2) ఉదిత = (సుడిగాలిచే) కలిగిన రజః = దుమ్ముయొక్క, భ్రాంతి = భ్రమణము (= తిరుగుడు) కలది.

40. మరు మరీచిక = నిర్జలప్రదేశమునఁ గానవచ్చు ఎండ మావులు; దురంతంబు = (1) దుర్లభమగు అంతము కలది—అనఁగా, అంతము లేనిది; (2) దుఃఖముతో అంత మొందునది; (3) అతిక్రమింపరానిది.

42. దిఙ్మోహము = దిగ్భ్రాంతి; ముంచును = అడంచును, నశింపఁజేయును.

49. బంగారునఁ గాని = బంగారముతోఁ జేయఁబడని; శ్రుతిభూష = (1) కర్ణాభరణము (2) వీనులవిందు;

గురుత = (1) (శరీర) స్థౌల్యము. (2) అజీర్ణరోగము (3) గౌరవము; జ్యోతికి అతీతమగు జ్యోతి = బాహ్యవస్తువులను మాత్రమే కానిపింపఁజేయు దీపముకంటె మిన్నయగు వెలుఁగు — అనఁగా — ఆంతరవిషయములను లేదా పరోక్షవిషయములను దెలియఁజేయు జ్ఞానదీపము; మఱియు, వెలుపలి చీఁకటిని మాత్రమే పోఁగొట్టఁజాలినది బాహ్యదీపము, లేక, సాధారణ దీపము (= జ్యోతి); మఱి గురూపదేశ మనెడి జ్యోతి యన్ననో హృదయములోపలి చీఁకటిని (= అజ్ఞానమును) పోఁగొట్టును; ఉద్వేగకరము = సంతాప జనకము; జాగరము = (1) జాగరూకత (2) నిద్రలేకుండుట.

56. రాగము = (1) ఎఱుపు (2) అనురాగము; వక్రత = కుటిలత్వము (2) ప్రాతికూల్యము.

57. చంచలత్వము = (1) వడి (2) అస్థిరత్వము; మోహన శక్తి = (1) మూర్ఛోత్పాదన సామర్థ్యము (2) అన్య వశీకరణ సామర్థ్యము.

58. మదోత్కటత — (మద + ఉత్కటత) మదము = (1) ఉన్మాదకత్వము (2) ఔద్ధత్యము; నిష్ఠురత = (1) కాఠిన్యము (2) పారుష్యము లేక నిర్దయత.

67. పటుతర గుణ పాశ బద్ధ = (1) మిక్కిలి దృఢమైన శౌర్యాదిగుణము లనెడి త్రాటిచే బంధింపఁబడినది. (2) మిక్కిలి నేర్పు గల (సంధి - విగ్రహ - యాన - ఆసన - ద్వైధీభావ - సమాశ్రయములు అనెడి) షడ్గుణములు అను త్రాటిచే బంధింపఁబడినది.

68. (శాస్త్రము = శాస్త్రజ్ఞానము — శాస్త్రజ్ఞుని మాటయే తలఁపెట్టదు; ఆచారపరిపాటిసూటి = సక్రమమైన శిష్టానుచరితమార్గము.

69. లక్షణంబు = సాముద్రికమందుఁ జెప్పఁబడిన శరీరగత తిలకాది చిహ్నములు; సత్యంబుగాన్ = ప్రమాణముగా.

70. వియత్‌పురి = గంధర్వనగరము - అనఁగా, దృగ్భ్రాంతిచే ఆకాశమున ఉన్నట్లు కానిపించు నగరము - అసద్వస్తు భ్రమము. ఇయ్యది అశుభసూచక మని శాస్త్రకారులు తలంతురు.

74. అసిధారలందు = (1) కత్తులు అనెడి నీటియందు (2) కత్తుల యంచులందు — యుద్ధములందు అతి క్రూరమైన ప్రాణిహింసచే లక్ష్మి (రాజ్యలక్ష్మి, విజయలక్ష్మియు) లభింపఁదగినది. కావున ఆ క్రూరత్వమును నేర్వఁ గోరి, తత్సాధనభూతమైన కత్తి

యందే లక్ష్మి వసించు ననుట. విశ్వరూపత=(1)నానా రూపత్వము (a diversity of forms)(2)విష్ణుత్వము; కను = పొందు.

75. సముపచిత-మూల-దండ-కోశములు = (1) రాజుపక్షమున — న్యాయముగా వృద్ధిపఱుపఁబడిన - మూల దేశము (=Original inherited territory) - సేన - ఉగ్రాణము (= Treasury) — (2) కమలము పక్షమున—బలిమి నొందిన (లేక, నాటుకొన్న) - వేరు-నాళము - విరిసిన మొగ్గ.

76. విటప సంతతి = (1) కొమ్మల సముదాయము (2)విటులను (జారులను) పోషించువారి సమూహము; తమోధికత (తమః + అధికత) తమస్సు = (1) అంధకారము (2) తమోగుణము; వివిధసంక్రాంతి=(1) ఒక రాశినుండి మఱియొక రాశికిఁ జేరుట (2) ఒకమానిసినుండి మఱొక మానిసికడకుఁ జేరుట; వసుజనయిత్రి = (1) (అష్ట) వసువుల తల్లి. (2) ధనమును గలిగించునది; భీమ సాహస = (1) భీమసేనునియొక్క సాహసము (2) వెఱపుగొలుపు సాహసము; ప్రకటిత అనేక పూరుష ఉచ్ఛ్రాయ = (1) లక్ష్మి పక్షమున - ప్రకటింపఁబడిన పెక్కుమందియొక్క యభ్యున్నతి గలది, అనఁగా-అనేకులను ఉన్నతస్థితికిఁ దెచ్చినది. (2)పిశాచి

పక్షమున - ప్రకటింపఁబడిన అనేకములగు ఊర్ధ్వ హస్తనరమానముల మెత్తు గలది (Height measuring several men - పురుష Considered as a unit of measure generally equal to six feet); సత్త్వ హీనమనిన్ = మనోబలముచేఁ దక్కువైన వానిని, అనగా మనోదౌర్బల్యము గలవానిని (A weak-minded fellow or a fellow of little mental strength) ఉన్మత్తునిఁ = (1) గర్విష్ఠుని (2) పిచ్చివానిని.

79. ఊష్మము = (1) ధనతేజము - అనఁగా ధనగర్వము. (2) వేడిమి; జాడ్యము = (1) జడత్వము (= బుద్ధి మాంద్యము) (2) జాల్యము (=జలలక్షణము-అనఁగాఁ జల్లఁదనము); ఉన్నతి = (1) ఉచ్చస్థితి, (2) ఎత్తు ; నీచసంసిద్ధి = (1) నీచస్వభావము (2) పల్లపుస్థితి (=కుత్సితకర్మత్వము)

80. తృష్ణ = (1) దప్పి, (2) ఆశ; ఈశ్వరత్వము = శివత్వము. (2) ఐశ్వర్యము; అశివతఁ = (1) శివత్వాభావమును. (2) అశుభత్వమును.

81. అమృతసహోదరి = అమృతమునకుఁ దోఁబుట్టువు— క్షీరాబ్ధిమథనసమయమున అమృతముతోఁపాటు పుట్టినది; కటువిపాక = (1) కారపురసము (=రుచి) గలది,

(whose flavour is bitter). (2) దుఃఖదాయక మగు పరిణామము గలది (Giving rise to disastrous results); బలవృద్ధి = (1) అధికమైన సత్తువ. (2) సైన్యాభివృద్ధి; లఘిమము = (1) అశక్తత (Lightness of weight; weakness). (2) లఘుత్వము – అనఁగా, చులుకన (Lightness of heart).

82. పురుషోత్తమ అభిరత = (1) ఉత్తమపురుషులయందు అత్యంతాసక్తురాలు. (2) విష్ణువునందు అత్యంతాసక్తురాలు; దుర్జనతా అనురక్త = దుష్టజనసమూహమునందు అనురాగము గలది; విగ్రహము = (1) శరీరము. (2) కలహము; నిర్మలుఁ = (1) మాలిన్యము లేనివానిని. (2) నిష్కళంకుని. — రేణుమయి = (1) పాంసుమయి. (2) రజోగుణమయి; చంచల = (1) నిలుకడలేనిది. (2) అవిమృశ్యకారిణి; కజ్జల మలినమ్ము = (1) కాటుకవలె నల్లనైనది. (2) కాటుక అనెడి మలినమగు (కర్మమును). — కజ్జలం (వ్యు)= కుత్సితం జలం అస్మాత్ ప్రభవతి — అనఁగా, చెడ్డ (కంటిలోని) నీరు దీనినుండి పుట్టుచున్నది.

83. ఆశా...ధార = ఆశ అనెడి విషలతలను బోషించు నీటిధార (The possession of wealth fosters in a man ever greater desire (to have more);

దోషా...దరి = దోషములు అను పాములకు ఇరవైన గుహ; అలం - రూపకము.

84. అక్షహరిణంబులకున్ = ఇంద్రియములు అనెడి లేళ్లకు; వ్యాధగీతి = బోయవాని పాట; లేళ్లకు గానమనినఁ బ్రీతి మెండు. అందుచే బోయలు గాన మొనర్చి, లేళ్లను ఆకర్షించి వానిని జంపుదురు. అట్లే లక్ష్మియు ఇంద్రియములను విషయాభిముఖ మగునట్లు కాపించి నశింపఁజేయును; (i) నాశకత్వమున లక్ష్మి-గీతులకు సామ్యము (ii) నాశ్యత్వమున ఇంద్రియ-హరిణములకు సామ్యము; అగ్రహ గ్రాహములకున్ = కోపము (లేక, చలము) అను మొసళులకు; జన్మ, ఆపగ = ఉత్పత్తిస్థానమైన నది; మదనమదగజమునకున్ = మన్మథుఁడు అను మత్తకరికి; కదళిక = అరఁటి చెట్టు. ఏనుఁగు అరఁటితోఁటలో స్వేచ్ఛగా విహరించి కడకు ఆచెట్లను నాశమొనర్చును. అట్లే ధనవంతులు ధనమదముచే ఒడలు తెలియకుండ విషయసుఖము లనుభవించి కడకు ధన మంతయుఁ గోల్పోదు రనుట.

86. వృద్ధబోధమునకున్ = పెద్దల హితోపదేశమునకు; వేత్రయష్టి = ఉత్సారించు బెత్తపుఁగఱ్ఱ; రాజుల సన్నిధానములో బిగ్గఱగా మాటాడువారిని వేత్ర-

హస్తులు బెత్తములు చూపి బెదరించి ఆవలకుఁ దప్పించి దారిచేయుదురు. తిమిరము = (1) చీఁకటి (2) నేత్రరోగవిశేషము; ధర్మరాజబింబము = ధర్మము అను చంద్రబింబము.

88. ఐశ్వర్య మబ్బినవాఁడు తన్ను దాను స్వస్థునిఁగాఁ దలఁచుకొనునంతలోనే లక్ష్మి వానిని మోసగించి విడనాడు ననుట.

91. పట్టాభిషిక్తులైనంతనే రాజులయందు సర్వసద్గుణములు నశించి దుర్గుణము లన్నియు సంక్రమించు ననుట. పార్థివ యశంబు = రాజుల కీర్తి.

92. శ్రాంత నభసంగమ కంఠ పుటాళికై వడిఁ = డస్సిన పక్షులయొక్క (దొప్పలవంటి) కంఠములవలె; విత్తలవ మత్తత = కొద్దిపాటియైశ్వర్యమువలని గర్వము; గాఢ దోష బహుల ప్రచితంబు = గాటమగు దోషముల పెక్కుంటిచే నింపఁబడినది (లేక, కూడఁబెట్టఁబడినది); ఇట దోషము లనఁగా (1) శరీరగతములైన వాతపిత్తశ్లేష్మాది వికారములు (2) స్వధర్మవ్యతిరిక్తములైన గురుతల్పగమన అభక్ష్యభక్షణాదులగు దోషములు (3) గౌతమప్రోక్తములగు రాగద్వేషమోహాదులైన దోషములు; నైక (న+ఏక)

గోచరరస లాలసంబులు = అనేకములగు విషయసుఖములయందు అత్యాసక్తి గలవి; విహ్వలత = భయాదులచేత అవయవములు స్వాధీనత తప్పుట; చేడ్పడుచుందురు = బాధపడుచుందురు (లేక, భంగము నొందుదురు, లేక, వ్యాకులపడుదురు)

94. ద్రవ్య తాపము = (1) ధనమువలని వేఁడిమి (లేక, బాధ) (2) ధనము అను వేఁడి.

95. సప్తచ్ఛదద్రుమంబులు = ఏడాకుల యరఁటిచెట్లు; కుసుమ రజో వికారము = (1) పూలయందలి పుప్పొడివలనఁ గలుగు దుష్ఫలితములు (The Evil effects of the pollen), (2) కుసుమరోగము (= నేత్రరోగము) అను గుణము వలని తెవులు.—(కుసుమరోగము = కంటిలో వేయు పూవు). ఏడాకుల యరఁటిచెట్టుపూలయందలి పుప్పొడి తలపోటును గలిగించునని వైద్యశాస్త్రప్రసిద్ధము.

96. ఉత్కంపిత ఈక్షణులు = కండ్లకలఁక గలిగినవారు, తేజోవంతులన్ = (1) సూర్యాదిగ్రహములను (2), ప్రతాపవంతులగు పురుషులను; మహిత మాన స్తంభజడులు = (1) రాజుల పక్షమున — గొప్పదగు (= అధికమగు) మనోహంకారమువలని స్రూన్పా

టుచేఁ గదలమెదలలేనివారు. (By dullness or stiffness of heart due to their great pride). (2) ఏనుఁగుల పక్షమున—పెద్దపరిమాణముగల కట్టుఁగంబముచేఁ జలింప నేరనివి (By the tie-post of great size); తృష్ణావిషాన etc.—విషము సోఁకినవారి కన్నులకు అంతయుఁ బసుపుపచ్చగాఁ గనఁబడునఁట. అట్లే ధనాశ అను విషము తల కెక్కినవారికి అంతయుఁ గాంచనమయముగాఁ గానిపించు ననుట; తేజస్వులన్ = (1) నిప్పులను (2) ప్రతాపవంతులను; పరప్రేరితులు = (1) రాజుల పక్షమున—ధూర్తులచేఁ బ్రోత్సహింపఁబడినవారు. (2) బాణముల పక్షమున—శత్రువులచేఁ బ్రయోగింపఁబడినవి; పానవర్ధిత తైక్ష్ణ్యులు = (1) రాజుల పక్షమున—మధుపానముచే (మధుపానమువలని మదముచే అని లక్ష్యార్థము) వృద్ధిఁబొందిన క్రౌర్యము గలవారు. (2) బాణముల పక్షమున — సానమీఁద నూఁకుటచేఁ బెంపొందిన పదను గలవి..

97. దండంబులన్ =(1) కఱ్ఱలచేత (2) దండాద్యుపాయముల చేత (ఇవి మూఁడు విధములు— i. వధించుట, ii. ధన మపహరించుట, iii. పీడించుట) (3) సైన్యముల చేత (అనఁగా—సైన్యముల నంపుటచేత).

98. అకాలసుమంబులంబలెన్.— ఋతువుకాని ఋతువునందు వృక్షాదులు పుష్పించుట అరిష్టసూచకమని ప్రతీతి. Cf. శ్లో. ద్రుమౌషధివిశేషాణా మకాలే కుసుమోద్గమః। ఫలప్రసవయో ర్బంధం మహోత్పాతం విదు ర్బుధాః॥

ఉరుతరరౌద్ర భూతులు=(1) రాజుల పక్షమున — (ఒరులకు) మిక్కిలి వెఱపు గొలుపు నైశ్వర్యము గలవారు. (2) శ్మశానాగ్ని పక్షమున — అమిత భయమును గలిగించు (శవ) భస్మము గలవి;

అదూరదర్శులు = (1) దూరమందున్న వస్తువులను జూడలేనివారు. (2) రాఁగల యనర్థమును తెలిసికొనలేనివారు. (3) పరలోకభయమును గణింపనివారు; తైమిరికప్రకరంబు=(1) రేచీఁకటి గలవారి సమూహము. (2) కంటి (తిమిర) రోగము గలవారి సముదాయము.

99. ఉపసృష్టులు=(1) కాముకులు. (2) (గ్రహ) ఆవేశముగలవారు (Posessed by Evil Spirits) (3) బహిష్కరింపఁబడినవారు; క్షుద్ర అధిష్ఠిత భవనులు =(1). వేశ్యలచే ఆశ్రయింపఁబడిన (తమ) భవనము గలవారు, అనఁగా-తమ భవనమందు వేశ్యలను

దెచ్చి పెట్టుకొనువారు. (2) విటులచే ఆశ్రయింపఁబడిన (తమ) భవనము గలవారు. (3) నీచులచే (లేక, క్రూరులచే) ఆశ్రయింపఁబడిన (తమ) భవనము గలవారు.

100. ప్రేతపటహంబులు — మృతులైనవారికి దహనసంస్కారము గావించునపుడు తప్పెటలు వాయించుట కొన్ని దేశములందు ఆచారము ;

పాతక అధ్యవసాయ ఆళి ఖ్యాతిన్ = బ్రహ్మహత్యాది మహాపాపములను జేయ నిశ్చయము గలవారి సమూహమువలె Possessing determinate thoughts about committing heinous sins

102. పతితులు = (1) స్వధర్మచ్యుతులు (2) ఉన్నతస్థితి నుండి పడినవారు.

103. క్ష్మాపాల......బకంబులు = రాజాస్థానములందుండు కొంగలు—అనఁగా, ఎట్లు కొంగలు తామరతీఁగను ఆశ్రయించి దాని పత్రములచే ఆవృతశరీరములై చేఁపలను వంచించి ఉన్నట్టుండి వానిని భక్షించునో, అట్లే వంచకులు కొందఱు రాజాశ్రయబలముచే పరులను వంచించి వారి సొమ్మును భక్షింతురనుట;

ద్రవిణ......దాక్షాయ్యముల్ = ధనము అను మాంస

మును కబళించు గ్రద్దలు ; వంచనం గందురు—దోష ములందు గుణములను ఆరోపించి బోధించు వంచకులచే మోసగింపఁ బడుదు రనుట.

105 గురు ... వశీకరణంబు — గురువచనమును దిరస్కరించుటవలన ఈరాజు క్రూరుఁ డను భీతిచే ఇతర సామంతాదులు వశ్యు లగుదు రని భావము; గురు వాక్...స్వతంత్రత—మూఢుఁడు పరప్రత్యయనేయ బుద్ధి. విజ్ఞానవంతుఁడైన రా జన్నో స్వయముగనే సర్వవ్యవహారదక్షుఁడు. కావున గురువచనతిరస్కారము ఇతరులచే బోధింపఁబడునవసరము లేని స్వాతంత్ర్యమును దెలియఁజేయును; మాగధ...శ్లోకంబు— లాంఛనముచొప్పున వందిజనులు చేయు స్తుతి రాజులకు యశము నాపాదింపవలయునేకాని పండిత కృతస్తుతి కా దని భావము.

106. నిచ్చలమగు = యథార్థమైన; ప్రాభవంబు = దొర తనము; క్రచ్చఱ =అనాలోచితముగా.

116. తప్పంజూతురు=అనాదరింతురు, ఒప్పరికింతురు.

119. గుఱి=ప్రమాణము.

136. సుస్థిరప్రభావుఁడు=సుప్రతిష్ఠితమైన (బాగుగా పాదు కొన్న) కోశ - బలములవలనఁ గలిగిన తేజము; సిద్ధా

దేశమహితుఁడు=(1) సిద్ధ=అప్రతిహతమైన(=ఎదురు లేని), ఆదేశ=ఆజ్ఞచే, మహితుఁడు=ఒప్పినవాఁడు (One whose command is implicitly obeyed); (2) సిద్ధ=యథార్థమైన, ఆదేశ=భవిష్యకథనముచే, మహితుఁడు=ఒప్పినవాఁడు (One whose words ever come true; త్రిలోకసందర్శి = ముల్లోకములందలి విషయములను దెలిసికొనఁజాలినవాఁడు One able to know all that is passing on in the three worlds.



BCI

KLVA105B213

BC

ఏతత్కవికృత గ్రంథములు

1.	శ్రీ గురుదక్షిణ	(కందకావ్యము)	0 8 0
2.	శ్రీ శుకనాసోపదేశము	(పద్యకావ్యము)	1 8 0 ✓
3.	శ్రీ వేంకటేశ్వరశతకము		0 10 0
4.	విషాదతిమ్మరుసు	(నాటకము)	2 0 0
5.	నయప్రదీపవిమర్శము	(వచనము)	0 12 0
6.	గంగాధరశతకము		అముద్రితము
7.	శ్రీ నీలకంఠవిజయము	(చంపూకావ్యము)	,,
8.	ఉపమావళి	(పద్యకావ్యము)	,,
9.	ప్రాస్తావికము	(చాటుపద్యములు)	,,
10.	ప్రశ్నోత్తరరత్నమాల (శ్రీశంకరాచార్యకృతికి ఆంధ్రీకృతి)		,,
11.	భక్తమార్కండేయ	(నాటకము)	,,
12.	సతి అహల్య	(,,)	,,
13.	అనార్కలి	(,,)	,,
14.	శ్రీకృష్ణరాయవిజయము	(,,)	,,
15.	నాటకపరిభాషేందుశేఖరము (A Treatise on Dramaturgy)		,,

No. 2714

Copies available with the Author.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA105B213
పుస్తకం పేరు	శ్రీశుకనాసోపదేశము
తారీఖు	03 February 2025
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	67
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	CI, BCI
లేని పేజీలు	NO
తయారు చేసినది	Sireesha
పేజీలు విడదీసినది	Sireesha
స్కాన్ చేసినది	K.Daveed
పరీక్ష చేసినది	NANDINI
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	